ముఖారి (రేకు) - ఆది

ఆహోసాధు త - వాగమనం
బహుళవైభవైః - ప్రతివచనైఃకిం

తతోపసరమి - ధ్యా శఠవచనై
రితస్త వైర్మమ - హితం కిం
బతమమదేహో - త్ప్రాణస్త థాపి
గత ఏవైతత్ - కారణమిహకిం?

సంవృతిచేలం - జహిచపలత్వం
సంవాదేమే - సతతంకిం
త్వంవామమచి - త్తంసాత్వయసి
కింవా కురుమమ - ఖేలనమిహకిం?

అతిబిభేమి - భవదాచరణాదిహ
చతుర వేంకటా - చలరమణా
సతీం మామను - సరసికిమదర్థం
రతిరాజవిభవ - రచనమిదంకిం?

అన్నమాచార్యులు తన సంస్కృత సంకీర్తనలను స్వచ్ఛందంగా, స్వతంత్రంగా సరస్వతీకరించారు. ఆంధ్రవేదస్రష్టకు అమరవాణి ఎంత కరతలామలకంవలె ఉన్నదో, తన శృంగార పదాలలోని తెలుగు తేటల తేనెమాటలను, సంస్కృతంలోకి ఎక్కించి గీర్వాణ భాషకు ఏవిధంగా తెలుగు ఒరవడి తెచ్చారో ఆయన సంస్కృ త కీర్తనలు సందర్శించే భాగ్యవంతులకి తెలుస్తుంది.

ఈ కీర్తనలో నాయిక ముగ్ధ కలహాంతరిత శ్రీవేంకటాచలపతితో అంటున్నది. వచ్చావా? (ఆశ్చర్యం) మంచిది వస్తేవచ్చావుగానీ, గొప్పగొప్ప కల్లబొల్లి కబుర్లు చెప్పకు.

నాదారికి అడ్డుగా నిలువకు లేలే. తొలగు నీ మిధ్యాశఠ వచనాలతో, దొంగ పొగడ్తలతో - నాకేంపని - నేను జీవచ్ఛవంలా బ్రతుకుతున్నాను ( నీవు నాచెంతనే ఉండని కారణాన) చెప్పవోయిబతుకుతున్నాను ( నీవు నాచెంతనే ఉండని కారణాన) చెప్పవోయి ఇందుకు కారణమేంమంటావు? ఎవరంటావు?

నాతో మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకో - ఈ చిలిపి వేషాలేమిటి - నా చీర కొంగు విడిచిపెట్టు. నీవల్లనే నాకీమనస్తాపం అంతాను. నీవా నన్ను ఊరడించే వాడివి. నీవల్లకాదు(మమచిత్తస్య సాంత్వనే త్వమసమర్థ యేవ)  నీవేమి చేసినా ఏమీలాభం లేదు. నీ చేష్టలకి నేను ముచ్చట పడగలననుకొంటున్నావా?

నీవాలకం, నడవడీచూస్తే నాకు భయం వేస్తున్నది. నీవేమో గొప్ప చతురుడవు. నేర్పరివి. మీదుమిక్కిలి శ్రీ వేంకటాచలపతివి, నావెంట వెంట రావద్దంటే వస్తున్నా వెందుకు? నీ మన్మధవైభవపు రంగవల్లులు, స్మర సంక్రాంతి ముగ్గులు పెట్టడానికా ఎందుకు వస్తున్నావు?